కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

ములుగు కలెక్టర్ దివాకర

ములుగురూరల్ : కార్మికులతో మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర

ములుగురూరల్, జూలై 27 : పని చేసే ప్రదేశంలో కార్మికులకు మెరుగైన సౌకర్యం కల్పించాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. శనివారం ఆయన బండారుపల్లి శివారులోని ఇటుక బట్టీలను లేబర్ అధికారి వినోదతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్మికుల రక్షణతో పాటు పిల్లల సంరక్షణకు వసతి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణ రంగానికి సంబంధించిన కార్మిక సంఘాల నాయకులతో వచ్చే వారం సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ లేబర్ అధికారిని ఆదేశించారు.

వంతెనల పరిశీలన..

గోవిందరావుపేట/కన్నాయిగూడెం: మండలంలోని కాం తనపల్లి చెరువు దగ్గర రహదారిలో ఉన్న లోలెవల్ వంతెనను శనివారం కలెక్టర్ టీఎస్ దివాకర పరిశీలించారు. గోవిందరావుపేట మండలంలోని రాఘవపట్నం వద్ద దయ్యాలవాగు వరద ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే గోవిందరావుపేట మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సీఎంఆర్ బియ్యం గోదాంను కలెక్టర్ ప్రారంభించారు. రైస్‌మిల్లర్ల ద్వారా పంపిణీ చేసే సీఎంఆర్ బియ్యం నిల్వ చేసేందుకు గోదాంను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, సివిల్ సప్లై డీఎం రాంపతి, రైస్‌మిల్లర్లు, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

కృష్ణకాలనీ, జూలై 27 : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ టీ రాజేశ్వర్ అధ్యక్షతన ఇందిరా మహిళా శక్తిపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరయ్యారు. పథకానికి ఎన్ని దరఖాస్తులు వచ్చాయని మెప్మా పీడీ రాజేశ్వరిని అడగగా ఇప్పటి వరకు భూపాలపల్లి పట్టణ మహిళా సంఘాల నుంచి మీసేవ కోసం 2, క్యాంటీన్ల కోసం 7, నాటు కోళ్ల పెంపకానికి ఒక దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు. మీ సేవకు దరఖాస్తు చేసుకునే మహిళలు డిగ్రీ పాసై కంప్యూటర్ స్కిల్స్ ఉండి అనుభవం ఉన్నవారు ఉండాలని పీడీ అదనపు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలు పథకాన్ని ఉపయోగించుకొని సక్సెస్ కావాలని ఆకాంక్షించారు. అర్బన్ మహిళా సమాఖ్యల మహిళా సంఘాల లీడర్ల, రిసోర్స్ పర్సన్ సభ్యులు పాల్గొని తమ స్వీయ అనుభవాలను పంచుకున్నారు.

ఓసీ 3 సిమ్-2 ప్రైవేట్ పరం చేస్తే ఊరుకోం

గణపురం, జూలై 27: భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓసీ త్రీ సిమ్-2ను ప్రైవేటీకరణ చేస్తే సింగరేణి మనుగడకు ప్రమాదం పొంచి ఉందని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేశ్ అన్నారు. శనివారం కేటీకే ఓసీ-3 యూజీ గనిలోని సిమ్-2ను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మధుగాని విజేందర్ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించగా రమేశ్ హాజరై మాట్లాడారు. సిమ్-2 ప్రైవేట్ సంస్థకు ఇచ్చేందుకు అప్రూవల్ నోట్ కొత్తగూడెం కార్పొరేట్ ఆఫీస్‌లో సిద్ధంగా ఉందన్నారు. ఇలాంటి నిర్ణయాలతో కార్మికులకు, సింగరేణి సంస్థకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. దీనిని విరమించుకోకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం గని మేనేజర్ భానుప్రసాద్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సుధాకర్‌రెడ్డి, బ్రాంచ్ కమిటీ సభ్యులు పీ శ్రీనివాస్, పిట్ కార్యదర్శి ఎల్ శంకర్, పిట్ కమిటీ గౌరవ అధ్యక్షుడు సంగె శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

సంఘాలకు మోడల్ స్కూల్ టీచర్లు రాజీనామా

గణపురం, జూలై 27: మండలకేంద్రంలోని మోడల్ స్కూల్ టీజీటీ, పీజీటీ ఉపాధ్యాయులు శనివారం ఉపాధ్యాయ సంఘాలైన పీఆర్టీయూ, యూటీఎఫ్, టీఎమ్ఎస్ టీఏ, పీఎంటీఏ, టీఎంఎస్టీఎఫ్ తదితర సంఘాల ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. 11 ఏండ్లుగా ఒకే పాఠశాలలో పని చేస్తున్నా బదిలీలు చేపట్టడంలేదన్నారు. జీత భత్యాలు 010 పద్దు ద్వారా అందడం లేదని, కారుణ్య నియామకాలు, హెల్త్ కార్డులు వర్తింపజేయకుండా తాత్సారం జరుగుతున్నా ఉపాధ్యాయ సంఘాలు తమకు న్యాయం చేయడంలేదన్నారు. ఇందుకు నిరసనగా మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లావణ్య, సుమన్, రాజేంద్రప్రసాద్, చైతన్య కుమార్, నవీన్, బాలస్వామి, భాస్కర్ రావు, సదానందం, భవాని, దేవికి దేవి, శ్రీలత, శ్వేత పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులు దరఖాస్తు చేసుకోండి

ఏటూరునాగారం, జూలై 27 : నీట్, ఐఐటీలో పరీక్ష రాసి సీటు సాధించిన గిరిజన విద్యార్థులకు ఆర్థిక సాయం అందించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే 29 మంది విద్యార్థులు ఆర్థిక సాయానికి దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

FOR SALE

★Shop in Auto Nagar 45 Lakhs (Rs. 9000/- Getting Rent), House in Kasibugga 45 Lakhs (Rs. 6,200/- Getting Rent). Cont: 9492199961.
NTW-00

HEALTH CARE

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం, క్యాన్సర్ పేషెంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును.
సంప్ర: 6281476205, 9440325526
KMM-11867

WANTED

jobs Apply Now!

★Wanted PRO's for MBBS in Abroad Education. Please Contact Phone No. 8121554649.
NTW-314856

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివరించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565


ఏటూరునాగారం: ప్రవహిస్తున్న జంపన్నవాగు

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కురుస్తున్న వర్షం

కన్నాయిగూడెం : వరదను పరిశీలిస్తున్న కలెక్టర్ టీఎస్ దివాకర

మహదేవపూర్: నీట మునిగిన పంట పొలాలు

వాజేడు : నాగారం గ్రామశివారులో ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

విడువని వాన

- ములుగు, జయశంకర్ జిల్లాల్లో ముసురు
- ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి
- పొంగి పొర్లుతున్న వాగులు
- నిండుతున్న చెరువులు, కుంటలు
- నీట మునిగిన పంట పొలాలు
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జూలై 27 : ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వాగు లు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. వరదతో చెరువులు, కుంటలు నిండుతున్నాయి. పంట పొలాలు నీట ముగుగగా, పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువన కురుస్తున్న వర్షాలతో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నది. ములుగు జిల్లాలో శనివారం 42.9 మి.మీ, భూపాలపల్లి జిల్లాలో 33.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఏటూరునాగారం మండలం రామన్నగూడెం గోదావరి క్రమంగా తగ్గుతున్నప్పటికీ లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వరదతో ఇబ్బందులు తప్పడం లేదు. రామన్నగూడెం-రాంనగర్ మధ్యలోని జీడివాగులోకి వరద చేరడంతో లంబాడీ తండా, రాంనగర్ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా గ్రామాల నుంచి రామన్నగూడెం పాఠశాలకు రావాల్సిన 40 మంది విద్యార్థులు వరద దాటి రాలేకపోయారు. షట్టర్ తూము వద్ద ప్రవహిస్తున్న గోదావరి లీకేజీతో గ్రామం పొలిమేరల్లోకి నీరు వచ్చింది. రామన్నగూడెం-ఏటూరునాగారం మధ్యలోని కరకట్ట ప్రమాదంగా ఉండడంతో నీటి పారుదలశాఖ అధికారులు అక్కడ ఇసుక బస్తాలు వేశారు. వరద క్రమంగా పెరుగుతుండడంతో గోదావరి ఒడ్డు ఉర్లిపోయి ప్రమాదం ఉంది. జంపన్న వాగు ఉప్పొంగి ప్రవహిస్తున్నది. రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద గోదావరి వరద ఉధృతిని శనివారం ఎస్పీ శబరీష్ పరిశీలించారు. కరకట్ట వివరాలు సీఐ శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ వెంట ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ఎస్సై తాజుద్దీన్ ఉన్నారు. వాజేడు మండలం పూసూరు బ్రిడ్జి వద్ద గోదావరి శనివారం సాయంత్రం ఆరు గంటలకు 16.800 మీటర్లు (53 అడుగుల) మేర ప్రవహిస్తున్నట్లు సీడబ్ల్యూసీ అధికారులు తెలిపారు. వాజేడు, గుమ్మడిదొడ్డి బ్రిడ్జి నీటమునిగి రాకపోకలు నిలిచిపోయాయి. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతమైన టేకులగూడెం గ్రామశివారు రేగుమాగు బ్రిడ్జిపై వరద నీరు పది రోజులైనా తగ్గలేదు. దీంతో రెండు రాష్ట్రాల కు రాకపోకలు నీలిచిపోయాయి. టేకులగూడెం గ్రామశివారులో నీట మునిగిన జాతీయ రహదారితో పాటు టేకులగూడెం, కడెకల్, కృష్ణాపురం గ్రామాలను ఎస్పీ శబరీష్, ఏటూరునాగారం ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ సందర్శించారు. కృష్ణాపురం బ్రిడ్జి పైనుంచి గోదావరి వరద ఉధృతిని పరిశీలించి పేరూరు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్‌కు ఎస్పీ సూచనలు చేశారు. ముంపు బాధితులు పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని సూచించారు. అలాగే మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మంగపేట మండలం కమలాపురం బిల్ట్ ఇన్‌టేక్‌వెల్ వద్ద గోదావరి సముద్ర మట్టానికి 83 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తున్నది. తీరం కోత కు గురవుతున్న నేపథ్యంలో మంగపేట పుష్కరఘాట్ ఎగువకు పోలీసులు ఎవరినీ వెళ్లనీయడంలేదు. రైతు సేవా సహకార సంఘ కార్యాలయంలోకి నీరు చేరడంతో సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. శిథిలావస్థలో ఉన్న నర్సింహసాగర్ ఐబీ గెస్ట్‌హౌజ్‌కు చెందిన గదుల్లో నివాసముంటున్న వారిని స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. రాత్రి గోదావరి ప్రవాహం పెరిగితే పొదుమూరు, బోరునర్సాపురం, వాడగూడెం గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీకాంత్ తెలిపారు. గోవిందరావుపేట మండలంలో పలు ఇడ్లు పాక్షికంగా దెబ్బతి న్నాయి. కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం సమ్మక్క బరాజ్ వద్ద గోదావరి వరద ఉధృతి క్రమంగా తగ్గుముఖం పట్టింది. ఎగువ నుంచి 9,75,910 క్యూసెక్కులు వస్తున్నట్లు నీటిపారుదశాఖ అధికారులు తెలిపారు. బరాజ్ వద్ద నీటి మట్టం 83.30 మీటర్ల ఎత్తుకు చేరుకుంది. వెంకటాపురం(నూగూరు) మండలంలో గోదావరి క్రమక్రమంగా పెరుగుతున్నది. కంకలవాగు, పాత్రాపురం వాగు, జిన్నెల వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వెంకటాపురం నుంచి భద్రాచలం వెల్లడానికి రాకపోకలు బంద్ అయ్యాయి. కాళేశ్వరం వద్ద గోదావరి ఉదయం 10 లక్షల క్యూసెక్కులు ఉండగా సాయింత్రం వరకు 6.07 లక్షల క్యూసెక్కులకు చేరినట్లు అధికారులు తెలిపారు. పుష్కరఘాట్ వద్ద 9.30 మీటర్ల ఎత్తులో పారుతున్నది. చండ్రుపల్లి వాగు భారిగా రోడ్డుపై పారుతుండటంతో చండ్రుపల్లి, అన్నారం గ్రామలకు రాక పోకలు పూర్తిగా బంద్ అయ్యాయి. మహాముత్తారం మండలం పెగడపల్లి-కేశవాపూర్ పెద్దవాగు లో లెవెల్ బ్రిడ్జి పైనుంచి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. మధ్యాహ్నం నుంచి రాకపోకలు నిలిచిపోవడంతో వాహనదారులు అదనంగా 40 కిలోమీటర్లు తిరిగి స్వస్థలాలకు వెళ్లారు. కాటారం మండలం పోతుల్‌వాయి వద్ద బొర్రవాగు, గంగారం వద్ద అలుగు వాగు, గుండ్రాత్‌పల్లి వద్ద అలుగు వాగు, ఒడిపిలవంచ వద్ద వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో గంటల పాటు రాకపోకలు స్తంభించాయి. ములుగు మండలం జగ్గన్నగూడెం-సర్వాపురం గ్రామాల మధ్య ఉన్న బొగ్గులవాగు లోలెవల్ వంతెన మీదుగా ప్రవహించింది. దీంతో జగ్గన్నగూడెం గ్రామస్తులు హైలెవల్ వంతెన మీదుగా రాకపోకలు కొనసాగించారు.

21 అడుగులకు చేరిన గణపసముద్రం

గణపురం మండలం గణపసముద్రం సరస్సు నీటిమట్టం శనివారానికి 21 అడుగులకు చేరుకుంది. బాగిర్తిపేట, బుద్దారం చెరువులు నిండి మత్తడి పోస్తుడడంతో వరదనీరు భారీగా గణపసముద్రంలోకి వస్తోంది. చెరువు గరిష్ఠ నీటి మట్టం 30 అడుగులు కాగా ఇంకా 8 అడుగులు నీరు చేరితే మత్తడి పడనుంది.

27 అడుగులకు చేరిన రామప్ప నీటిమట్టం

ఎడతెరిపిలేని వర్షాలకు రామప్ప చెరువు నీటి మట్టం 27 అడుగులకు చేరింది. మండలంలోని చాలా కుంటలు, చెరువులు మత్తడి పడుతున్నాయి. మోరంచవాగు ఉధృతంగా ప్రవహిస్తుండంతో పాలంపేట- లక్ష్మీదేవిపేట గ్రామాల మధ్యలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వెంకటాపూర్ - పాలంపేట గ్రామల మధ్యలో చెట్లు రహదారిపై పడటంతో ఎస్సై సతీశ్ వాటిని సిబ్బందితో తొలగించారు.

కాటారం: పోతుల్‌వాయి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న బొర్రవాగు

ములుగు జిల్లా కేంద్రంలో కురుస్తున్న వర్షం

గోవిందరావుపేట : చల్వాయిలో భారీ వర్షాలతో కూలిన పెంకుటిల్లు

గణపురం: 21 అడుగులకు చేరిన గణపసముద్రం సరస్సు నీటి మట్టం సూచిక బోర్డు

రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద గోదావరిని పరిశీలిస్తున్న ఎస్పీ శబరీష్

మంగపేట : పీఏసీఎస్ కార్యాలయంలో చేరిన వరదను చూపుతున్న సీఈవో

సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, జూలై 27 : సీపీఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 'సీపీఆర్-పునర్జన్మ'పై అవగాహన కార్యక్రమం నిర్వహించగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఎలాంటి కారణం లేకుండా అకస్మాత్తుగా పడిపోతే అది గుండె పోటుకు కారణమని గుర్తించి తక్షణమే సీపీఆర్ చేయడం ద్వారా బతుకుతారన్నారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖల సిబ్బంది, పీహెచ్‌సీలు, ఉప ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం సీపీఆర్ ఎలా చేయాలో నమూనా చేసి చూపించారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

గుర్రంపేటలో పర్యటించాలి

గుర్రంపేట గ్రామంలో సింగరేణి సంస్థ ఉపరితల గని వల్ల ఏర్పడుతున్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ, సింగరేణి అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్‌అండ్‌బీ, వ్యవసాయ శాఖ, పంచాయతీ అధికారి, పరిశ్రమల శాఖ జీఎం, కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ శాఖ, ఆర్డీవో, ఎంపీడీవోలతో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఈ కమిటీ గ్రామంలో పర్యటించి 15 రోజుల్లో నివేదిక అందజేయనున్నట్లు చెప్పా రు. భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామ శివారు ఎస్సీ కాలనీ ప్రజలు సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన ఉపరితల గని వల్ల ఇళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయని, బ్లాస్టింగ్‌తో రాళ్లు వస్తున్నాయని ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. నష్టంపై పూర్తి నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఎంహెచ్‌వో మధుసూదన్, సీపీవో శామ్యూల్, డీపీవో నారాయణ రావు, డీఆర్డీవో నరేశ్, వైద్యులు నవీన్, వైద్యులు ప్రవీణ్, నాగార్జునరెడ్డి, ఆర్డీవో మంగీలాల్, త హసీల్దార్ శ్రీనివాస రావు, సింగరేణి జీఎం హబీబ్ హుస్సేన్ పాల్గొన్నారు.

అసైన్డ్ భూములకు పూర్తి హక్కులు కల్పించాలి

ములుగురూరల్, జూలై 27 : కాంగ్రెస్ ఎన్నికల హామీలో ప్రకటించిన విధంగా అసైండ్ భూములకు పూర్తి హక్కులు కల్పించి, పట్టాలు ఇవ్వాలని అసైన్డ్ భూమి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడారు. అసైన్డ్ భూములపై సంపూర్ణ యాజమాన్య హక్కులు కల్పిస్తూ, అసైన్డ్ భూముల చట్టం 1977ను రద్దు చేసే బిల్లును అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలన్నారు. జేఏసీ చైర్మన్ ముంజాల భిక్షపతి మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన ఎన్నికల హామీని అమలు చేసేందుకు మంత్రి సీతక్క చొరవ తీసుకోవాలని, లేకపోతే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో కళాకారుల సంఘం అధ్యక్షుడు గొల్కొండ బుచ్చన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ల్యాదెళ్ల అశోక్, ఇన్‌చార్జి దినాకర్, తెలంగాణ యాదవ మహా సభ జిల్లా అధ్యక్షుడు కోరె రవియాదవ్, దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు సురేశ్, ఏబీఎస్ నాయకులు రవి, ప్రశాంత్, శ్రీనివాస్, సాంబయ్య పాల్గొన్నారు.

బదిలీలు చేపట్టాలని నిరసన

మహాముత్తారం, జూలై 27 : బదిలీలు చేపట్టాలని మండలంలోని దొబ్బలపాడు ఆదర్శ పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు శనివారం ప్లకార్డులతో నిరసన తెలిపారు. పదకొండేళ్లుగా ఒకే దగ్గర పనిచేస్తున్నామని, బదిలీల కోసం వినతులు ఇచ్చినా తమను పట్టించుకోడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు రాము, విజయ, జ్యోతి, పావని, స్వాతి ప్రియ, శ్రీధర్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

సీపీఆర్‌తో కాపాడొచ్చు

ములుగురూరల్, జూలై 27 : గుండె జబ్బుల కారణంగా స్పృహ తప్పిపడిపోయిన వారికి సీపీఆర్ చేస్తే 50 శాతం ప్రాణాలు కాపాడొచ్చని డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య అన్నారు. శనివారం వైద్య ఆరోగ్య శాఖ సమావేశ మందిరంలో మెడికల్ కాలేజీకి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై వైద్యులకు అవగాహన కల్పించారు. గుండెనొప్పితో స్పృహ కోల్పోయిన వారికి రెండు నుంచి ఏడు నిమిషాల వ్యవధిలో సీపీఆర్ చేస్తే ప్రాణాలు కాపాడవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

రాష్ట్ర బడ్జెట్ అంకెల గారెడీ

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణారెడ్డి

వెంకటాపూర్, జూలై 27 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీగా ఉందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ మొదటి బడ్జెట్ దిశ, దశ లేకుండా ఉందన్నారు. ఆరు గ్యారెంటీలు పూర్తిగా మర్చిపోయారని ఎద్దేవా చేశారు.

వాజేడు : ప్రగళ్లపల్లి గ్రామశివారులో బోల్తాపడిన కారు

మూడురోజులు..మూడుకార్లు

ప్రగళ్లపల్లి శివారులో వరుస ప్రమాదాలు

వాజేడు, జూలై 27 : వెంకటాపురం నుంచి ఏటురునాగారానికి వెళ్తున్న కారు శనివారం ఉదయం ప్రగళ్లపల్లి రోడ్డుపై ఉన్న గుంతను తప్పించబోయి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఎస్‌బీఐ మేనేజర్ సురక్షితంగా బయపటపాడ్డడు. టాక్టర్ స్థానికులు కారును బయటకు తీశారు. ఇదే ప్రాంతంలో మూడు రోజుల వ్యవధిలో ఇక్కడ మూడు కార్లు బోల్తా పడ్డాయి. అధికారులు స్పందించి ప్రాణనష్టం జరుగక ముందే రోడ్డుపై గుంతను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహాముత్తారం, జూలై 27: మండలంలోని దొబ్బలపాడు మోడల్ స్కూల్‌లో కెమిస్ట్రీ సబ్జెక్ట్ బోధించేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ రాజు శనివారం తెలిపారు. అభ్యర్థులు సర్టిఫికెట్లు దరఖాస్తు ఫారంతో పాటు జతపరిచి ఈ నెల 30లోపు పాఠశాలలో ఇవ్వాలని సూచించారు. ఈ నెల 31న డెమో నిర్వహించి ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.

కారోబార్ మృతి

గణపురం, జూలై 27: మండలంలోని బస్వరాజుపల్లి కారోబార్ మడికొండ చంద్రమౌళి (48) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. చంద్రమౌళి మృతికి బస్వరాజుపల్లి, నగరంపల్లి తాజా మాజీ సర్పంచులు చెరుకు కుమారస్వామి, ఆలూరి కుమారస్వామి సంతాపం తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు హరిచంద్రారెడ్డి, ఉమ్మల్ల విజేందర్, రాజు, షఫీ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేలు అందించారు. దబ్బెట గట్టయ్య, వేణు, జీడి శివుడు, శివశంకర్, రంజిత్, శ్రీనివాస్, రత్నాకర్ పరామర్శించిన వారిలో ఉన్నారు.

రోడ్డుపై వరినాట్లతో గ్రామస్తుల నిరసన

గోవిందరావుపేట/కన్నాయిగూడెం, జూలై 27: మండలంలోని ముప్పనపల్లి పద్మాశాలీ కాలనీలోని రోడ్డుపై నాట్లు వేస్తూ శనివారం గ్రామస్తులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. వర్షాలకు రోడ్డు బురదగా మారి నడిచేందుకు వీలులేకుండా దిగబడుతోందని అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని వాపోయారు. దీంతో మహిళలు రోడ్డుపై నాట్లువేస్తూ నిరసన తెలిపారు. గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామంలోని అభ్యుదయ కాలనీ రోడ్డు బురదమయంగా ఉండడంతో శనివారం మహిళలు నాట్లు వేసి నిరసన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు.

గోవిందరావుపేట : రోడ్డుపై నాట్లు వేస్తున్న మహిళలు

మెడికల్ కాలేజీ ఉద్యోగాలకు 32మంది ఎంపిక

ములుగురూరల్, జూలై 27 : ములుగు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వివిధ విభాగాలలో 32 ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులను ఔట్ సోర్సింగ్ కింద ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌లాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితా జిల్లా పోర్టల్‌లో అప్‌లోడ్ చేశామని పేర్కొన్నారు. కలెక్టరేట్, ప్రభుత్వ దవాఖాన నోటీస్ బోర్డుల్లో సైతం జాబితాను ప్రదర్శించినట్లు చెప్పారు.

చిట్యాల తహసీల్దార్‌గా హేమ బాధ్యతలు

చిట్యాల, జూలై 27 : చిట్యాల తహసీల్దార్‌గా శనివారం ఎన్ హేమ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ ఖాజా మొయినుద్దీన్ కలెక్టరేట్‌కు